## ఎపిక్ కార్డులను త్వరగా పంపిణీ చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 13 : జిల్లాలో పంపిణీ చేయకుండా మిగిలి ఉన్న ఎపిక్ కార్డులను త్వరగా పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎపిక్ కార్డుల పంపిణీపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 56,753 ఎపిక్ కార్డులు ఉండగా వాటిని పంపిణీ కోసం పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు పంపించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 43,200 కార్డులను పంపిణీ చేసినట్లు చెప్పారు. మిగిలిన వాటిని త్వరగా పంపిణీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, సురేశ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం విజయ్‌భాస్కర్

## మాల కులస్తుల అభ్యున్నతికి కృషి

కాజీపేట, నవంబర్ 13 : అన్ని కుల సంఘాలతో పాటు మాలల అభ్యున్నతికి కృషి చేస్తామని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట 47వ డివిజన్ బాపూజీనగర్ పోచమ్మగుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు మర్యాల కృష్ణ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘం సభ్యులు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతోపాటు కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథిగా విజయ్‌భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ కుల సంఘం విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి ఇస్తే బాపూజీనగర్‌లో సొంత ఖర్చులతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. సమావేశంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్‌కుమార్, కోశాధికారి పప్పుల గోవర్ధన్, కార్యవర్గ సభ్యులు సిరిల్ లారెన్స్, సీహెచ్ కొమ్మాలు, కాందారి రాజమొగిళి, తండమల్ల వేణు, కొత్త రవి, మైలారం శంకర్, బండి రాంచందర్, శేఖర్, బొట్టు రాజు, రాజేశ్, పోతుల సాంబయ్య, యాదగిరి, రాజ్‌కుమార్, జగన్, రాజు, సూరి, భాస్కర్, ఈశ్వర్, నర్సింగరావు, శ్రీకాంత్, కుమారస్వామి పాల్గొన్నారు.

## 'అబద్ధాలకోరు నాయిని రాజేందర్‌రెడ్డి'


మాట్లాడుతున్న బైరపాక ప్రశాంత్

హనుమకొండ, నవంబర్ 13: అబద్ధాలకోరు నాయిని రాజేందర్‌రెడ్డి అని బీఆర్‌ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. సోమవారం నగరంలోని 59వ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్వీ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో కనిపించని నాయిని రాజేందర్ రెడ్డి, తన రాజకీయ లబ్ధి కోసం వినయ్‌భాస్కర్‌పై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లను అమ్ముకున్న చరిత్ర అతడిదన్నారు. నాయినికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. దేశానికే రోల్ మోడల్ తెలంగాణ అని, మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ప్రశాంత్ అన్నారు. కాగా, నీలం సుహాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నూతన అధ్యక్షుడిగా అర్వింద్, ఇన్‌చార్జిగా రాయుడుతోపాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ ఇన్‌చార్జి సంపత్‌రెడ్డి, నాయకులు సుమన్, మతిన్, బీఆర్‌ఎస్వీ నాయకులు కల్యాణ్, హైమద్ పాల్గొన్నారు.

## దాస్యం గెలుపు కోసం సైనికుడిలా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సదాంత్

గిర్మాజీపేట, నవంబర్ 13 : వినయ్‌భాస్కర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని బీఆర్‌ఎస్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన డివిజన్ పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సదాంత్ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించాలన్నారు. సమన్వయంతో పనిచేస్తూ దాస్యం గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో భీమ్‌రాజు, గొర్రె కుమార్, లింగాల రాజేశ్, మట్టవాడ సారంగం, శివ, వరుణ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే

- మీ ఆశీర్వాదంతో భారీ మెజార్టీ ఖాయం
- చీఫ్ విప్ వినయ్‌భాస్కర్
- హనుమకొండ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ సమావేశం


చీఫ్‌విప్‌ను గజమాలతో సత్కరిస్తున్న చికెన్ సెంటర్ నిర్వాహకులు


పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న వినయ్‌భాస్కర్

హనుమకొండ, నవంబర్ 13 : రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే అవుతారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం రాత్రి బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడారు. కష్టం వచ్చినా, నష్టం వచ్చినా ఒకే గొడుగు కింద ఉండాలనే ఉద్దేశంతో అసోసియేషన్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. చికెన్ సెంటర్స్ హోల్‌సేల్, రిటైల్ చికెన్ సెంటర్ అసోసియేషన్ వారికి గతంలో అనేక సహాయ సహకారాలు అందించానన్నారు. ఇప్పుడు కూడా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. చికెన్ సెంటర్స్‌కు వేస్ట్ యూజర్ చార్జెస్ ఎత్తివేయడం కోసం కృషి చేస్తానన్నారు. అలాగే, చికెన్ సెంటర్స్ వారికి ప్రభుత్వం బ్లీచింగ్ పౌడర్ సప్లై చేసేలా చూస్తానన్నారు. అసోసియేషన్ కార్యాలయం కోసం స్థలం ఇప్పించడంతో పాటు భవన నిర్మాణానికి కూడా కృషి చేస్తానన్నారు. అసోసియేషన్‌కు గృహలక్ష్మి కింద 50 నుంచి 60 గృహాలు అందేలా చూస్తానని తెలిపారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్‌ను నాయకులు శాలువా కప్పి, రుమాలు, గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, జలంధర్, లింగారెడ్డి, సోమన్న పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ పార్టీలో భారీగా చేరికలు**

పశ్చిమ నియోజక వర్గంలో వివిధ పార్టీల నుంచి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. రంగంపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అమర్ ఆధ్వర్యంలో రెండు వందల మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి దాస్యం వినయ్ భాస్కర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ పదేళ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలతో రాష్ట్రం ముందుకు సాగుతోందన్నారు. నియోజకవర్గంలో రూ. 5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులు అమర్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్‌ఎస్ చేరారన్నారు. వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, కల్పలతా సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, బీఆర్‌ఎస్ నాయకులు వద్దిరాజు గణేశ్, పరశురాములు, అనిల్ కుమార్, ఫాతిమా, రాంబాబు, కమల్, వింధ్యా, మౌనిక పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పథకాలు

- అజీజ్‌ఖాన్.. స్థాయిని తెలుసుకుని మాట్లాడు..
- విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకుల వెల్లడి


సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

హనుమకొండ, నవంబర్ 13 : మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖుద్దుస్, ఎండీ నయీం, అన్వర్ అన్నారు. సోమవారం బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్ని జిమ్మిక్కులు, కుట్రలు, కుతంత్రాలు చేసినా పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీలు గెలువవన్నారు. ఎగిరేది గులాబీ జెండానే అన్నారు. ఏడేళ్లుగా బీఆర్‌ఎస్ పార్టీలో ఉండి పదవులు అనుభవించి, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ తన స్థాయిని మించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి అనుభవించి, కాంగ్రెస్ పార్టీలో చేరి వెన్నుపోటు పొడిచాడని ధ్వజమెత్తారు. ఇలాంటి వారికి భవిష్యత్‌లో పుట్టగతులు ఉండవన్నారు. నియోజకవర్గంలో షాదీఖానా నిర్మాణానికి రూ.5కోట్లు కేటాయించిన ఘనత వినయ్‌భాస్కర్‌కే దక్కుతుందన్నారు. మకంటికి రెప్పలా కాపాడిన వ్యక్తిపై ఆరోపణలు, విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అన్వర్, కల్పలతా సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, మహ్మద్, అఫ్జల్, సోనీ, బియాబాని, హుస్సేన్, ఖలీల్, హిమ్రోజ్, తస్లీమ్, అయేషా పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న టీఎస్‌పీఎస్‌సీ సభ్యుడు కారం

హనుమకొండ, నవంబర్ 13 : దీపావళి పురస్కరించుకుని హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీఎస్‌పీఎస్‌సీ సభ్యుడు కారం రవీందర్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం వరంగల్ ఉద్యోగుల జేఏసీ మాజీ చైర్మన్ పరిటాల సుబ్బారావు, టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని జగన్ మోహన్ రావుతో కలిసి ఆయన ఆలయంలో పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరుగనున్న బ్రహ్మోత్సవాలపై ఆలయ ధర్మకర్తలతో చర్చించారు. వారి వెంట వరంగల్ ఆర్‌వో సబ్ రిజిస్ట్రార్ అమ్జద్ అలీ, హసనొద్దిన్ తదితరులు ఉన్నారు.


ఆలయంలో కారం రవీందర్‌రెడ్డి తదితరులు

# అభివృద్ధిని చూసి ఆదరించాలి

- కారు గుర్తుకే ఓటు వేయాలి
- దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలి
- బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం


న్యూశాయంపేట : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న దాస్యం రేవతి, బీఆర్‌ఎస్ నాయకులు


కాజీపేట : 61వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఎలకంటి రాములు, ఆటో డ్రైవర్లు

న్యూశాయంపేట, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సోమవారం గ్రేటర్ 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటలో బీఆర్‌ఎస్ అభ్యర్థి వినయ్‌భాస్కర్ సతీమణి దాస్యం రేవతితో పాటు మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు పలు కాలనీల్లో కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి జోరిక రమేశ్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టారు. పదేళ్ల కాలంలో చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అభివృద్ధి పనులను చూసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణా శివశంకర్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట్ల వెంకన్న, మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, సీనియర్ నాయకులు గుండు సదానందం, జానకీ రాములు, గన్నారపు ప్రసాద్, మామిండ్ల సురేశ్ పాల్గొన్నారు.

**61వ డివిజన్‌లో..**

కాజీపేట : గ్రేటర్ 61వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎలకంటి రాములు బీఆర్‌ఎస్ శ్రేణులు, ఆటోయూనియన్ నాయకులు, డ్రైవర్లతో కలిసి బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపుకోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవర మల్లేశ్, త్రిచక్ర పొదుపు సంఘం అధ్యక్షుడు ఈసంపల్లి సంజీవ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంబా రమేశ్, మాతంగి సామ్మి, రాష్ట్ర నాయకులు కలకోట జయరాం, ఎండీ అంకుషావలీ, బీఆర్‌ఎస్ నాయకులు కుమ్మరి కోటిలింగం, సారంగపాణి, గోపి, వెంకట్, మహేందర్, కోరబోయిన శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.